# ★ పులి బుట్రల భయాలు ★

గరిమెళ్ళ సత్యనారాయణ

హైదరాబాదు సమస్యను పరికిస్తే "పులిభయం బుట్రకు, బుట్ర భయం పులికి" అన్న సామెత జ్ఞాపకం వస్తున్నది. హైదరాబాదులోకి ఒక్కసారి భారతయూనియన్ సేనలను నడిపించితే, అక్కడ భారతయూనియనులో మనకూ బాగా నవఖాలీ పశ్చిమపంజాబులలోలాగ ఎక్కడ హిందూహత్యలు తూర్పుపంజాబు బీహారులలోలాగ ముస్లిము ప్రతిహత్యలు లేచి దేశమంతా గగ్గోలవుతుందో అన్న భయం భారతయూనియనును పీడించుచున్నది. ఇంతేకాకుండా నైజాములో యెంతో మందుగుండుసామాను నగరాలు నిలవ ఉన్నవని, ఈ మధ్యనే యెవరికీ తెలియకుండా తెల్లదేశాలనుంచి విమానాలమీదుగా అక్కడకు మారణాస్త్రములు దిగుమతియైనవన్న పుకారు ఉంటున్నవి. పాకిస్తాన్ వెంటనే తన సైన్యాలను హైదరాబాదులో దించవచ్చునని ఒక విశ్వాసమున్నది. అసలింకా యెక్కడ పడితే అక్కడ దక్కన్ తెల్లోడి మాయ ఉండనే వుంది. లోగడ యుద్ధతంత్రాలు చేసి ముస్లిముల కులకోసం హిందువుల కుత్తుకలను తెల్లవాడు కోయించినా మన కృతజ్ఞతాభావంతో నను కొనుక్కుంటున్నాడంటే, ఎవరికైనా కాళ్ళూ చేతులూ ఆడడం కష్టమే. ఇదంతా హిందూజాతి అనే పులికి హైదరాబాదు అనే బుట్రమీద ఉన్న భయం. ఇంక హైదరాబాదు బుట్రకు భారతయూనియన్ పులి అంటే యేమీ భయమున్నది లేదా అన్న సంగతిని ఆలోచింతాము. హైదరాబాదు ఇంతవరకు గూండాచర్యలను జరిపించడం తప్ప ఒక్క పౌరుష కార్యమునకు దిగలేదు. పరుగెడితే వెంటపెట్టడం, వెంటపెడితే పరుగెత్తడం, అన్యాయాలు అక్రమాలు హత్యలు కొల్లలు దహనాలు చేయిస్తూ లేదంటూ వుండడం ఈ హైస్తరు పోకిరీ పద్ధతిలో నడుస్తున్నవి.

ఈ పోకిరీ మూకలకెల్ల రజ్వీ నాయకుడు, నిజాం ప్రోత్సాహకుడు. మంత్రులు వారిని సమర్థించే వారలు. బాధపడేవారు కోట్లకొలది హిందువులే కాక కాస్త సన్నప్రమాణం కల ముస్లిములు కూడా. ఇదంతా ఎందుకు?

"భారతదేశం నడుమధ్యన ఒక దాడీకోలా రాజ్యం ఉన్నది, అన్ని సంస్థానాలు తుచ్ఛ భారతయూనియనులో చేరినా నైజాము మాత్రం రాజప్రముఖ బిరుదులకు లొంగి లోబడకుండా తన సార్వభౌమత్వమును నిలబెట్టుకొని, హేయమగు ప్రజాపరిపాలనా పద్ధతుల ప్రకారం కాక నిరంకుశ పాలనయట్టు దూరప్రసారం అధిక సంఖ్యాకవర్గము నణగద్రొక్కి తన ప్రతిభను సకలదిక్కులా ఆదర్శప్రాయంగా వెలిగిస్తున్నా"డని కీర్తిలోకం.

ఇవన్నీ వెల్లడింగ చెప్ప వేసాలనీ, భారతయూనియన్ ప్రతిఘ ముందర యీ పప్పేమీ ఉడకదని, సౌమ్య పరిష్కారంకోసమే తాము మెట్లు దిగుతున్నాము కాని భయంచేత కాదని పండిత నెహ్రూ యెంత భీకరంగా చెప్పాలో అంత భీకరంగా చెప్పినాడు. కాని క్రియలలో మాత్రం ఒక్క అడుగైనా ముందుకు పోలేదు.

భారతయూనియన్ యెప్పుడో ఒకప్పుడు తన మీద కాశ్మీరుమీదలాగే పడి అంతకంతె నులువుగా తుక్కుతేగగొట్టగలదన్న భయం హైదరాబాదుకు లేకపోలేదు. "ఏకసింహం నభక్ష్యామి దండవనముద్యతే" అన్న మేకలాగ లోలోపల బెదురుతూనే పైపైకి యెంతో భీకరాలు పలుకుతున్నాడు.

మగతనముంటే మనకంటె ముందే సరిహద్దులను రహస్యంగా దాటేదెవో బహిరంగంగానే దాటి వచ్చి సవాలు చేయకూడదూ? ఆ విధంగా మీదికి తెచ్చుకోవడం ఇష్టం లేదనుకుంటాము. "మేము మైళ్ళదూరం సరిహద్దు దాటింది రౌడీలను హైదరాబాదులోకి తరుముతా"మని భారతయూనియన్ ప్రకటిస్తే, "అసలు మా బాల్లైనమూ సరిహద్దుల లోపలి మూడు మైళ్ళదూరము మీరి, మా సరిహద్దు ప్రాంతంలోకే రా"మని నైజాము నవాబుగారు సమాధానం చెప్పడమేమిటి?

భారతయూనియను ఈ విషయంలో "సంశయాత్మ"యై కృశించుచున్నది కాశ్మీరంలోలాగా




## — the *time* factor



సెకన్డస్
న్యూ కాలిబర్ రెక్టాంగులర్
9 కారట్ సాలిడ్ గోల్డు, సాదాడైల్ రు. 145
18 కారట్ సాలిడ్ గోల్డు, సాదాడైల్ రు. 195

ఇండియాకోసం ప్రత్యేక నిపుణతతో పని చేస్తున్న ఉత్తమ వాచీ నిర్మాతలమన్న మా 75 ఏళ్ల ప్రతిష్ఠ ప్రతి 'వెస్టెండ్' మోడల్ వెనుకను ఉన్నది.

### వృత్తి వ్యాపారాల్లో
### కాలగతి

ఆఫీసులో, కర్మాగారంలో, ప్రతి వృత్తి జీవితంలోను కాలగతి ప్రధానము. ఒకపని చేయుటకు పట్టే కాలము నికరంగా తెలియాలి. అధికారికీ, ఉద్యోగికీ చాలా అవసరం. నమ్మకమునకు 'వెస్టెండ్' వాచీ సరియైనది. ప్రతి అభిరుచికీ, ఆర్థిక స్థితికీ సరిపడే రకాలు త్వరలో అందగలవని ఆశిస్తున్నాము.

వెస్టెండ్ వాచ్ కంపెనీ.,
బొంబాయి — కలకత్తా

# WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

## జెరుసలేమ్ ఖాళీచేస్తున్న బ్రిటిష్ సైనికులు :



జెరుసలేమును ఖాళీచేస్తున్న కడాపటి బ్రిటిష్ సైనికదళము

యేదో ఒక చర్య వెంటనే తీసుకోకేలాగుంటే వా రూహించి నట్లు కలహాలు కొనసాగునవి అసలే తలయెత్తవు. అథవా తల యెత్తెనో, యెట్లు తల యెత్తెనో అట్లే చల్లారవచ్చును.

దేశములో యుద్ధము జరుగుచుండగా అంతః కలహాలు కొనసాగు దుర్ఘటనలకు తావుండదు. భారతీయూనియనులోనుంచి అవసమైన వారందరూ పోయి సైన్యము సేనలో చేరుదురు. ఇట్లు చేరక మన రక్షణ కంటె పెట్టుకొనగోరే వారందరికీ మన మాయుధముల నియ్యగలేను. మతవిభేదముగా తప్ప దీనినింకొకరీతిగా నేను పరిష్కరించవొల్లని రీత్యే నిజాములు పలుకుచుండగా, అవి అట్లే పరిష్కారము కాక తప్పదు. అయినను మన కట్టుబాటు సంకుచితత్వం లేదు కనుక సహృదయులగు ముస్లిములను కూడ కట్టుకొనియే మనము గెలువవచ్చును.

రంగము మొదట యెవరి సేనల కళ్ళపై యుండునో రాజ్యము వారిదై యుండును. హిందూస్థానుకు ఆ సాహసమే లేకుంటే పాకిస్థాన్ ముందు అందులో ప్రవేశించి గాయంబా చేయవచ్చును. తరువాత మనకు సెక్యూరిటీ కౌన్సిలువద్దకు పోక తీరదు—"మీరిద్దరు సమాధానపడి కొరసగం పంచుకోండి. లేదా ఉభయులు ఒత్తిగిలి అందులోని కీలకస్థానాల నప్పటికీ ఐక్యరాజ్యసమితికి ధారపోయ్యండి" అని అది నిర్బంధించును. భారత యూనియను నుదుట యెట్టి గీత లిఖించబడి యున్నదో!